ఆడలి ఘాట్ రోడ్డులో మృత్యు ఘోష - పదుల సంఖ్యలో ప్రమాదాలు : యువకుడు మృతి

విశాలాంధ్ర - సీతంపేట : మండలం ఆడలి వ్యూ పాయింట్ వద్ద పర్యాటక అందాలను ఆహ్వాదించడానికి అనేకమంది పర్యాటకులు సదూర ప్రాంతాల నుండి పెద్ద వాహనాల్లో, ద్విచక్ర వాహనాలపై కొండపైకి చేరుకొని పచ్చని కొండలు ప్రకృతి అందాలను తిలకించి, తిరుగు ప్రయాణంలో ఘాట్ రోడ్ మలుపుల వద్ద వాహనాలను అదుపు చేయలేక ఏలం గూడ, బిడిందిగూడ, రహదారి మలుపుల వద్ద ఇప్పటివరకు ఎన్నో ఆటో ప్రమాదాలు, ద్విచక్ర వాహన ప్రమాదాలు జరిగి పదుల సంఖ్యలో మృత్యువాత పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ప్రమాదాల నివారణ వేగ నియంత్రణకు అనేక అవగాహన బోర్డులు పోలీసులు, ఐటిడిఏ అధికారులు పెట్టినప్పటికీ, ఇటు వంటి సంఘటనలు జరగటం ఎంతో బాధాకరమని అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుణంలోనే మంగళవారం సీతంపేట గ్రామానికి చెందిన గిరిజాల వేణుమాధవ్ 22 రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. తండ్రి శంకరరావు ఆర్టీసీ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నాడు, తల్లి గంగమ్మ గృహిణి, ఇంజనీరింగ్ చదివిన ఒక్క గాన ఒక కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వార్త తెలుసుకొని శోక సంద్రంలో మునిగి బాధపడుతున్న తీరు కుటుంబ సభ్యులను మరియు స్నేహితులు అందరిని తీవ్ర ఆవేదనకు గురిచేసింది, ఆడలి ఘాట్ దిగుతున్న సందర్భంలో ద్విచక్ర

వాహనం అదుపుతప్పి ప్రమాదం జరిగిన సంఘటనలో గిరిజాల. వేణు మాధవ్ అపస్మారక స్థితిలో చేరుకొనడంతో కుటుంబ సభ్యులు శ్రీకాకుళం కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో వైద్యం పొందుతూ మృతి చెందటం జరిగింది అని మృతుడు నేత్రాలు కుటుంబ సభ్యులు ఆమోదంతో ఆసుపత్రికి దానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ సంఘటనపై సీతంపేట సబ్ ఇన్స్పెక్టర్ అమ్మానరావు కేసు నమోదు చేసి దర్యాప్ చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ సంఘటనలో మనోజ్, తనీష్, హర్షిత్, చరణ్ అనే యువకులుకు చిన్న చిన్న గాయాలు అయ్యాయని తెలిపారు.

పీడీ యాక్ట్... వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నాటు సారాని ర్మూలన కార్యక్రమం - నవోదయం 2.0లో భాగంగా, మద్య నిషేధ, ఆబ్కారీ శాఖ డైరెక్టర్, ఎ.పి మంగళగిరి వారి ఆదేశాలు మేరకు, పార్వతీపురం జిల్లా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ వారి ఉత్తర్వుల మేరకు, మద్య నిషేధ ఆబ్కారీ జిల్లా అధికారి, పార్వతీపురం శ్రీ బి.శ్రీనాధుడు ఆధ్వర్యంలో రాయపల్లి వినోద్ అనే వ్యక్తిని అరెస్టు చేసి, విశాఖపట్నం సెంట్రల్ జైల్లో నిర్బంధించడం జరిగిందని స్టేషన్ హౌస్ ఆఫీసర్ సురేష్ తెలిపారు. ఈ నిందితుడిపై గతంలో 11 నాటు సారా సంబంధిత కేసుల నమోదయ్యాయనీ ఈ కేసుల్లో 890 లీటర్ల అక్రమ మద్యం,7 వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇతని నిరంతర నేర ప్రవృత్తులు, సామాజిక భద్రతకు హానికరమైన చర్యలు ప్రస్తుత నిర్బంధానికి కారణమయ్యాయన్నారు. సమాజ భద్రత నియమాలను ప్రభుత్వం యొక్క "నవోదయం 2.0" కార్యాచరణలో భాగంగా నిరంతరంగా కొనసాగుతున్నాయని, ప్రజలు దానికి సహకరించాలని కోరారు.

తండ్రి వర్ధంతి సందర్భంగా సామాజిక సేవ నిర్వహించిన డాక్టర్ జగన్మోహన్

విశాలాంధ్ర - బెలగాం : ఆపదలో ఉన్న వారికి చేసే ఏ చిన్న సాయమైనా కొంతలో కొంత ఆదుకుంటుందని ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం తమ తండ్రి తెర్లి గౌరినాయుడు (డెప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్) 19వ వర్ధంతి సందర్భంగా ఇటీవల గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర గ్రామంలో రెండు ఇళ్ళు, అలాగే చినగుడబ గ్రామంలో మూడు ఇళ్ళు దగ్ధమై సర్వస్వం కోల్పోయిన కుటుంబాలకు దుప్పట్లు, తువాళ్ళు, చీరలతో పాటు 5.కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తండ్రి వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, తమ తండ్రి వృత్తిరీత్యా కుష్టు రోగులకు 25 సంవత్సరాలు సేవలందించారని,వృత్తిలో సేవా భావంలో ఆయన మాకెంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. సేవా భావంతో చేసే కార్యక్రమాలు ఎంతో సంతృప్తినిస్తాయన్నారు. అనంతరం అక్కడి గ్రామాల్లో ఆరోగ్య సర్వే వివరాలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సమస్యలు గుర్తించిన పలువురిని పరిశీలించి సూచనలు చేశారు.

సాలూరు గ్రామదేవత పండుగ పేరిట ఆర్టీసీ అదనపు వసూళ్లపై ప్రయాణికులు ఆగ్రహం

విశాలాంధ్ర - పార్వతీపురం : సాలూరు శ్రీశ్యామలాంబ పండగసందర్భంగా ఆర్టీసీ పెద్దఎత్తున బస్సులు ఏర్పాటు చేసి ప్రయాణికులనుంచి అదనపు డబ్బులు వసూలు చేయడంతో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాలూరు గ్రామదేవత పండుగకు వేసిన ఏబస్సు ఎక్కిన అదనపువసూలు టిక్కెట్ పై 10రూపాయలు పెంచడంపై ప్రయాణికులు భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస ఛార్జీ కూడా 30రూపాయలు పెట్టడంపట్ల ప్రయాణికులు, భక్తులు తీవ్రఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 15ఏళ్ల తర్వాత పండగ నిర్వహించడం, పెద్దఎత్తున అధికారులు సేవలు అందించడం అంటే రేట్లు పెంచడమాఅని వారంతా ప్రశ్నిస్తున్నారు. శంబరజాతర, పైడితల్లమ్మ జాతరలో కూడా ఇలాఅదనపు చార్జీలు పెంచిన దాఖలాలు లేవని, దీనిపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని మూడు జిల్లాల ప్రయాణికులు, భక్తులు కోరుతున్నారు.

గుమ్మలక్ష్మీపురం పండుగకు అదనపు బస్సులు లేక ఇక్కట్లు.....

జిల్లాలోని ప్రసిద్ధిచెందిన మండలం, ఐటీడీఏ ప్రాజెక్టులో కీలకమైన మండలం, ఏజెన్సీ ముఖ ద్వారమైన గుమ్మలక్ష్మీపురంలో కూడా శ్రీవేపారమ్మ తల్లిపండుగను ఘనంగా నిర్వహిస్తున్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని అన్ని మండలాలనుండి పెద్ద ఎత్తున భక్తులు గుమ్మలక్ష్మీపురం పండగ కోసం తరలి వెళ్లారు. ఈపండగపై తమకు ఎటువంటి సమాచారంలేదని దీంతో అదనపు సర్వీసులు నడపలేకపోయినట్లు ఆర్టీసీ అధికారులు తెలియజేస్తున్నారు. దీనిపై విశాలాంధ్ర ఐటీడీఏ పీవో దృష్టికి కూడా తీసుకువెళ్లగా ఆయన ఆర్టీసీ అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. ఆర్టీసీ అదనపు సర్వీసులు చేయాలని ఐటిడిఎ ప్రాజెక్టు ఆఫీసర్ చెప్పినప్పటికీ ఎటువంటి అదనపు సర్వీసులు వేయకపోవడం గమనార్హం. సాలూరులో పెద్ద ఎత్తున హంగామాచేసి ఏర్పాట్లు చేసినఅధికారులు, గుమ్మలక్ష్మీపురంలో కూడా కనీస సేవలు ఎందుకు చేయడం లేదని భక్తులు ప్రశ్నిస్తున్నారు. 15 ఏళ్లకు సాలూరులో గ్రామ దేవత పండగ రావడం, సుమారు పది లక్షల మంది భక్తులు హాజరు కావడం,మంత్రి సంధ్యారాణి ఉండగా సేవలు చేసిన అధికారులు, ఏడేళ్ల తర్వాత గుమ్మలక్ష్మీపురంలో పండగరావడం, అక్కడ కూడా దాదాపు 20వేల మంది భక్తులు హాజరు కావడం,ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఉన్నప్పటికీ ఎందుకు కనీస చర్యలు తీసుకోలేదని భక్తులు,స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి కష్టాలతో ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని గుమ్మలక్ష్మీపురం పండగకు వెళ్లిన భక్తులు తెలియజేయడం గమనార్హం. పార్వతీపురం ఆర్టీసీ డిపో మేనేజర్ ను గుమ్మలక్ష్మీపురం పండగకు అదనపు సర్వీసులు గూర్చి అడగగా రెగ్యులర్ సర్వీసులు రద్దు చేయలేదని, నేడు బుధవారం ఒకటి, రెండు అదనపు బస్సులు వేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. తమకు ముందస్తుగా సమాచారం లేకపోవడం వలన అదనపు సేవలు ఏర్పాటు చేయలేదని ఆమె తెలిపారు. ఏదేమైనా జిల్లాలో రెండు గిరిజన మండలాల్లో ఒకే దఫా గ్రామ దేవత పండుగ జరిగిన సమయంలో, అధికారులు ఒక్కోచోట ఒక్కో విధంగా చర్యలు చేపట్టడం ఎంతవరకు సమంజసమని జిల్లాల ప్రజలు చర్చించుకుంటున్నారు. పండగ వేల ఆర్టీసీ అదనపు డబ్బులు వసూలు చేయడంతో ప్రైవేటు వాహనాలు కూడా అదే విధంగా వసూలు చేయడంతో పండగకు వెళ్లే వారంతా ఎండలతోపాటు జేబులు ఖాళీ అవడంతో లబోదిబోమంటున్నారు.

అగ్ని బాధితులకు అండగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ

విశాలాంధ్ర - పార్వతీపురం : మన్యం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ మంచిపల్లి శ్రీరాములు ఆధ్వర్యంలో గరుగుబిల్లి మండలం, చినగుడబ గ్రామంలో నిరుపేదలైన 3 కుటుంబాలు, ఉల్లిభద్ర గ్రామంలో నివాసం ఉంటున్న రెండు పూరిళ్ళు అగ్నికి ఆహుతి అయి కట్టుకోవడానికి బట్టలులేక, తినడానికి తిండి లేక చాలా ఇబ్బంది పడుతున్నవిషయం తెలుసుకున్న సహాయాన్ని చేశారు. రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ మంచిపల్లి శ్రీరాములు, సెక్రెటరీ బి.నాగభూషణరావుల చేతుల మీదుగా టార్పన్లు, దుప్పట్లు, టవల్స్, దోమతెరలు, చీరలు, నిత్యవసర స్టీల్ సామాగ్రి మరియు హైజానిక్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వెస్ చైర్మన్ మరడాన తవిటి నాయుడు, మరడాన నారాయణ స్వామి, మరడాన వెంకటనాయుడు, పెకేటి జనార్ధనరావు (వైస్ సర్పంచ్), మాజీ ఎంపీటీసీ ఆనందరావు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జీవితకాల సభ్యులు మంచిపల్లి పార్ధసారధి, కోల సీతారాం (రిటైర్డ్ రైల్వే) మేనేజింగ్ కమిటీ సభ్యులు బోటు రామకృష్ణ మరియు డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు టెండరింగ్...

ఒకే కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించేందుకు సన్నాహాలు..!. కాంట్రాక్టర్లచే బలవంతపు అంగీకారాలు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : పిల్లి గుడ్డిదైతే ఎలుక ఎగిరి గంతేసింది అన్న పూర్వీకుల సామెతను స్థానిక మున్సిపల్ అధికారులు అక్షరాలాపాటిస్తున్నారు. పాలకవర్గంలో అసమైక్యతను మున్సిపల్ కమిషనర్ తనకు అనుకూలంగా మార్చుకుంటున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళ్తే మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ విభాగం 67.17 లక్షల రూపాయలతో వరహాల గెడ్డలో సిల్ట్ తీయడంతో పాటు పట్టణ ప్రధాన రహదారిలో కాలువలలో మురుగును, 30 వార్డుల పరిధిలో ప్రధాన కాలువల్లో పేరుకుపోయిన మురుగును,తాగునీటి సరఫరాకు సంబంధించి తదితర అభివృద్ధి పనుల నిమిత్తం ఆన్లైన్లో టెండర్లు పిలిచే ప్రక్రియను చేపట్టింది. టెండర్ ప్రక్రియ ముగిసిన అనంతరం మే 3వ తేదీన ఇంజనీరింగ్ అధికారులు టెండర్ ప్రక్రియను ఓపెన్ చేశారు. ఈ టెండర్లో డి.తిరుపతిరావు,ఎస్ రామారావు, ఎస్.గౌరి నాయుడు,అప్పన్న, రాజాం ప్రాంతానికి చెందిన ఒక కాంట్రాక్టర్ కూడా పోటీపడి ఆన్లైన్ టెండర్‌లో పాల్గొనడం జరిగింది. ఇక్కడకు సీన్ కట్ చేసి అసల విషయానికి వస్తే రాజాం ప్రాంతానికి చెందిన కాంట్రాక్టర్ ఈ అభివృద్ధి పనుల టెండర్లలో అధిక మొత్తానికి కోడ్ చేశారని ఈయనకు ఈ టెండర్ దక్కే అవకాశం లేక పోవడంతో ఈ టెండర్ ఎలాగైనా దక్కించుకోవాలని పట్టు పట్టి అధికారులపై ఒత్తిడి తెస్తున్నారన్న సమాచారం తెలియవచ్చింది. నియోజకవర్గ ప్రజాప్రతినిధి ఆదేశాలతో మున్సిపల్ కమిషనర్ ఈ బాధ్యతను ఆయన భుజస్కందాలపై వేసుకొని ఈ టెండర్ ను ఆ కాంట్రాక్టర్ కు దక్కించేందుకు నిబంధనలను పక్కనపెట్టి ఈ టెండర్ లో పనులు దక్కించుకున్న పైన పేర్కొన్న మిగిలిన నలుగురు కాంట్రాక్టర్లచే ఈ పనులు మేము చేయలేమని వివిధ రకాలైన కారణాలతో ఆ కాంట్రాక్టర్లు నుంచి బలవంతపు అంగీకార పత్రాలు కమిషనర్ తీసుకున్నారన్న సమాచారం బయటకు పొక్కింది. అయితే ఒకే వ్యక్తికి పనులు అప్పగించాలన్న ఆలోచన మున్సిపల్ కమిషనర్ కు ఉన్నప్పుడు టెండర్లు పిలవకుండా నామినేషన్ పద్ధతిలో నచ్చిన వారికి పనులు అప్పగించాలే తప్ప ఇలా బలవంతపు అంగీకార పత్రాలు వ్రాయించుకోవడం నిబంధనలకు విరుద్ధమని, కమిషనర్ తన మాట నెగ్గించుకునేందుకు ఎవరిని బలి పశువులు చేస్తారని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్ష రూపాయల లోపు పనులు చేపట్టేందుకు ముందస్తుగా చైర్ పర్సన్ అనుమతి తీసుకుంటున్న కమిషనర్‌కు ఈ నిబంధనలు తెలియవా అని వారు ప్రశ్నిస్తున్నారు. బలవంతపు అంగీకార పత్రాలు ఇచ్చిన మాకు గతంలో టెండర్ లో పాల్గొని దక్కించుకున్న పనులకు పాలకవర్గం ఆమోదం తెలుపుతుందా అన్న అనుమానం మా కాంట్రాక్టర్లలో నెలకొందని, గతంలో ఎన్నడూ లేని విధంగా నిబంధనలకు విరుద్ధంగా కమీషనర్ వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తుందని ఇదే జరిగితే భవిష్యత్తులో మేము ఎటువంటి అభివృద్ధి పనులు చేసేందుకు ముందుకు వచ్చే ప్రసక్తే లేదని అంగీకార పత్రాలు ఇచ్చిన కాంట్రాక్టర్లు హెచ్చరిస్తున్నారు. అయితే ఎలాగైనా 67.17 లక్షల టెండర్ పనులను ఒకే కాంట్రాక్టర్ కు అప్పగించేందుకు కమిషనర్ ఇంజనీరింగ్ విభాగ అధికారుల మెడపై కత్తి పెట్టి ఒత్తిడి చేస్తున్నారని, ఇది నిబంధనలకు వ్యతిరేకమని ఈ విషయంలో తాము ససేమిరా సహకరించేది లేదని ఇంజనీరింగ్ అధికారులు తెగేసి చెబుతున్నట్లు వినికిడి. ఇదే జరిగితే ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టిలో పెట్టి సెలవు పై వెళ్లేందుకు ఈ విభాగ అధికారులు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఏది ఏమైనా పాలకవర్గ అసమైక్యతను మున్సిపల్ కమిషనర్ ఆసరాగా తీసుకొని ఇటువంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం సమంజసం కాదని ఈ నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని లేనియెడల తగిన మూల్యం చెల్లించక తప్పదని ప్రజా సంఘ నాయకులు తోట జీవన్,పాకల సన్యాసిరావు,గొర్లి సన్యాసిరావు తదితరులు హెచ్చరిస్తున్నారు.

గొందివలసలో సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె. సింహాచలం

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : గొందివలస గ్రామస్తులు సమస్యలతో సతమతమవుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె. సింహాచలం అన్నారు. మండలంలోని పోతంగి పంచాయి గొంది వలస గ్రామంలో ఆయన పర్యటించి గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా గొందువలస గ్రామంలో మంచినీటి సౌకర్యం లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతూ గడ్డ, వాగు కలుషిత నీరును వినియోగించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కలుషిత నీరు వినియోగించి పలు రోగాల బారిన పడే అవకాశం ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామంలో డ్రైనేజీ లేకపోవడం వల్ల వర్షాలు కురిసినప్పుడు కొండ వాగుల నుంచి వరద నీరు నేరుగా గ్రామానికి చేరుతుందని చెప్పారు. దీంతో గ్రామంలో చెత్తాచెదారం పేరుకుపోతుందని చెప్పారు. చెత్త చెదారం వల్ల గ్రామంలో పలు రోగాలకు దారితీస్తుందని చెప్పారు. గ్రామంలోసిసి రోడ్డు లేక వర్షాకాలంలో గ్రామమంతా బురద మయంగా మారి అడుగు వేయలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విషయంపై పలుమార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోకపోవడం విచారకరమన్నారు.

గొందివలస గ్రామం మండల కేంద్రానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్నా సరే అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. మండల కేంద్రానికి దగ్గరగా ఉన్న గ్రామాల పరిస్థితి ఇలా ఉంటే మారుమూల గ్రామాల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థమవుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ విషయంపై ఉన్నత అధికారులు స్పందించి తక్షణమే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేయక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ ప్రాంతం ఉద్యోగ నియామక చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి ఏజెన్సీ ఆదివాసీలకు న్యాయం చేయాలి

ఆదివాసీ జేఏసీ డివిజన్ చైర్మన్ జల్లి నరేష్

విశాలాంధ్ర - చింతూరు : అల్లూరి సీతరామరాజు జిల్లా చింతూరులో జరుగుతున్న నిరాహార దీక్షలు ఆరవ రోజు దీక్షలు ఎర్రం పేట పేసా కమిటీ ఉపాధ్యక్షులు కారం సాయి బాబు ప్రారంభం చేసి మాట్లాడుతూ జీఓ నెం. 3 రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరుద్ధరణ చేయాలి అయన అన్నారు. ఈ దీక్షలను ఉద్దేశించి జేఏసీ డివిజన్ చైర్మన్ జల్లి నరేష్ ఏ ప్రభుత్వం వచ్చినా ఆదివాసులను మోసం చేస్తూనే ఉంటుందని ఈ సందర్భంగా ఆయన ఆదివాసీ మేలుకో నీ హక్కులను కాపాడుకో అనే నినాదంతో పటు దీక్షల నుండి ఆదివాసి యువతరం ముందుకెళ్లాలని అయన పిలుపు నిచ్చారు. ఈ రోజు దీక్షకు మాట్లాడుతూ ఈ దీక్షలకు ఆదివాసి సమాజం ఆదివాసి ఉద్యోగులు ఆదివాసి యువతరం నిరుద్యోగులు మహిళలు ప్రతి ఒక్కరి మద్దతు తెలియజేయాలని లేకుంటే ఆదివాసి సమాజం మనుగడే ఉండదని, జాతి సౌలభ్యం కోసం పోరాడే జేఏసీ లాంటి పోరాట సమితికి ప్రతి ఒక్కరి మద్దతు ఉండాలని పిలుపునిచ్చారు. ఈ దీక్షలును ఉద్దేశించి మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ యమ్మెల్యే లతో ట్రైబల్ అడ్వైజరి కౌన్సిల్ ఏర్పాటు చేసి ఆదివాసీ లకు న్యాయం చేయాలన్నారు. అలాగే ఏజెన్సీ ఉద్యోగ నియమా చట్టం ను చెయ్యాలని, జేఏసీ నాయకులు పూర్తి ఆదేశాలు వచ్చే వరకు మేము ఈ దీక్ష విరమించబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో కూర మహేంద్ర, పాయం అది, మడివి దేశమ్మ, మడివి మీనాక్షి, మడివి, సాయి బొడ్డు బలరాం, కంగాల ప్రవీణ్, జల్లి బిక్షం, హర్ష తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా పాటశాలలకు నిధులు

జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ కమిటీ ద్వారా ఆశ్రమ పాటశాలు, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ కు నిధులు కేటాయించి వారికి పౌష్టికాహారం అందించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ చైర్పర్సన్ కం మేనేజింగ్ ట్రస్టీ అధ్యక్షతన జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ కమిటీ మొదటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిభందనల మేరకు జేసి, ఐటిడిఎ పిఒ, డిఆర్డిఎ పిడి, డిఎంహెచ్ఓ, గిరిజన సంక్షేమ డిడి, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖల అధికారులు నీటి సరఫరా, గిరిజనసంక్షేమ, ఇరిగేషన్ ఇంజినీరింగ్ అధికారులు, ఇండస్ట్రీస్ జి ఎం, ప్రభుత్వం నామినేట్ చేసిన స్వచ్చంద సంస్థల సభ్యులు, జిల్లా కలెక్టర్ నామినేట్ చేసిన ఇద్దరు లీజ్ హోల్డర్లు, అదేవిధంగా ఇద్దరు స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు సభ్యులుగా గల కమిటీ వెంటనే ఏర్పాటు చేసి ప్రతిపాదించాలని కన్వీనర్, జిల్లా మైన్స్ అండ్ జియాలజీ అధికారి ఎం. ఆనంద్ ను ఆదేశించారు. జిల్లా మినరల్ ఫౌండేషన్ నిధుల నుండి జిల్లాలో ఉన్న సుమారు 250 ఆశ్రమ పాఠశాలలకు, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ కు అవసరమైన స్టవ్ లు కొనుగోలుకు రూ.50 లక్షలు కేటాయించ నున్నట్లు తెలిపారు. సిలిండర్లకు డిపాజిట్ చేయాల్సి ఉంది అని కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా సి ఎస్ ఆర్ కింద గాని లేదా గ్యాస్ కంపనీ అధికారులతో గాని చర్చించి ఏర్పాటు చేయాలని జేసిని ఆదేశించారు. అదేవిధంగా పాడేరు డివిజన్ లో ఇటీవల ఐదు మండలాలలో యోగా శిక్షణ అందించి నట్లుగానే మిగిలిన ఆరు మండలాల విద్యార్థులకు, రంపచోడవరం మండలాలలో విద్యార్థులకు యోగ శిక్షణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలను కన్వర్జెన్స్ మోడ్ లో ఎన్ఆర్ఇజిఎస్ కింద బలోపేతం చేయాలన్నారు. ఊట నీటిని గ్రావిటీ ఆధారంగా పంపింగ్ చేయడానికి పైలట్ ప్రాజెక్ట్ గా ఐదు గ్రామాలను ఎంపిక చేయాలని ఆదేశించారు. సోలార్ ఆధారిత లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేపట్టాలన్నారు. రానున్న రోజులలో విద్యార్థుల భవిష్యత్తు మెరుగుకు 8,9,10 తరగతుల విద్యార్థుల వ్యక్తిగత అభ్యసనా నైపుణ్యాలను మెరుగు పరచడానికి సుమారు రూ.1.50 కోట్లతో మెల్బోర్న్ విశ్వ విద్యాలయంతో టై అప్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

అరకులోయ జీసీసీ మేనేజర్‌గా మురళీకృష్ణ

విశాలాంధ్ర - అరకులోయ : అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ గిరిజన సహకార సంస్థ (జీసిసి) బ్రాంచ్ మేనేజర్‌గా వి.మురళీకృష్ణ నియమితులయ్యారు. అనంతగిరి మండలం కాశీపట్నం గిరిజన సహకార సంస్థ బ్రాంచ్ మేనేజర్ గా పనిచేస్తున్న వి.మురళీకృష్ణను అరకులోయ జిసిసి బ్రాంచ్ మేనేజర్‌గా నియమిస్తూ జిసిసి ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అరకులోయ బ్రాంచ్ మేనేజర్‌గా పనిచేస్తున్న బి.వెంకటేష్ చింతపల్లి డివిజనల్ మేనేజర్ గా బదిలీ అయ్యారు. ఈ మేరకు బదిలీ ఉత్తర్వులు అన్ని జీసీసీ బ్రాంచ్ కార్యాలయాలకు చేరాయి.

రీ సర్వే ప్రక్రియ జూలై 15 లోగా పూర్తి చేయండి

జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : భూములు రీ సర్వే ప్రక్రియ జూలై 15 తేది లోగ పూర్తిచేయాలని రెవిన్యూ అధికారులకు జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కార్ఫరెన్సు మందిరం నుండి 22 మండలాల రెవెన్యూ అధికారులు, సర్వే అధికారులతో వారాంతపు రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రెవెన్యూ కార్య క్రమాలను పక్కాగా అమలు చేయాలని చెప్పారు. గ్రామసభలు నిర్వహించిన తర్వాత అందిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని, మ్యుటెషన్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. రిసర్వేలో భాగంగా సంబంధిత అధికారులు లాగిన్ అయి పెండింగ్ లేకుండా చూడాలని, ఎవరి లాగిన్ లో పెండింగ్ ఉంటె వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గత వారం నుండి ఇప్పటివరకు నిర్వహించిన సర్వే, తీసుకున్న చర్యలపై ఆరా తీసారు. ప్రతి వారం సమీక్షకు ముందుగానే తహసిల్దార్లు సంబంధిత సిబ్బందితో సమీక్షించి సమీక్షకు పూర్తి వివరాలతో హాజరు కావాలన్నారు. రెవెన్యు సదస్సులలో అందిన విజ్ఞాపనలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సెల్ టవర్లు పెరిగి సిగ్నల్ వ్యవస్థ మెరుగు పడినందున ప్రస్తుతం ఆఫ్ లైన్ లో ఉన్న ఎఫ్‌పిలను ఆన్ లైన్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల వలన జరిగే అనర్థాలపై అవగాహన

విశాలాంధ్ర - చింతపల్లి : బాల్య వివాహాలు వలన జరిగే అనర్థాలపై కిషోర బాలికలకు అవగాహన కల్పించ వలసిన అవసరం ఎంతైనా ఉందని గొందిపాకల ఎంపిటిసి సభ్యుడు. తాంబెలి మోహన రావు అన్నారు. గొంది పాకలు పంచాయ తీలోని తాడిపాలెం గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ కుమారి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వ హించిన కిశోర వికాసం వేసవి సెలవుల కార్య క్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో కిశోర బాలికలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలపై అవగాహన పెంచుకోవలసిన అవసరం ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. బాలికల పట్ల లింగ వివక్షత చూపించడం వంటి విధానాలు అవలంబించరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ అధికారిణి రత్నకుమారి, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలతో పాటు గ్రామస్తులు, మహిళలు, కిషోర్ బాలికలు పాల్గోన్నారు.

అరకులోయలో ఘనంగా అన్న సమారాధన.. భారీగా తరలివచ్చిన భక్తులు

విశాలాంధ్ర - అరకులోయ : ప్రముఖ పర్యాటక కేంద్రమైన ఆంధ్ర ఊటీ అందాల అరకులోయలో కొలువైయున్న శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు ముగింపు లో భాగంగా స్థానిక శ్రీవెంకన్న కళ్యాణ మండపం వద్ద మంగళవారం అన్న సమారాధన కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. అరకు లోయ, ఎండపల్లి వలస, అరకు సంతబైల్, పానిరంగిని, శరభ గూడ, కంటాభమ్సు గూడ తదితర గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ఉత్సవ కమిటీ ప్రతినిధులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవ అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించడం ఎంతో ఆనందంగా ఉందని భక్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు శివేరి బాలకృష్ణ మాట్లాడుతూ శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరగడం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయడం జరిగిందన్నారు. ఉత్సవాల ముగింపులో భాగంగా నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమానికి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రసాదం స్వీకరించడం సంతోషదాయకమన్నారు. ఈ యూత్సాహంతో వచ్చే యాడాది మరింత ఘనంగా వైభవోపేతంగా శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. కళ్యాణ మహోత్సవాలు దిగ్విజయంగా ముగియడానికి సహకరించిన ఎం ఆలయ

కమిటీ సభ్యులకు, ఉత్సవ కమిటీ ప్రతినిధులకు, అన్ని వర్గాల ప్రజలకు, అరకు లోయ పట్టణ ప్రజలకు, నియోజకవర్గ భక్తులకు కమిటీ తరఫున అభినందనలు తెలియజేసుకుంటున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ ప్రతినిధులు బొంజు బాబు, రంగ, కాపుగంటి కృష్ణారావు, పాడి చందు, కలింగపట్నం రమణ, పైడిరాజు (సోయల్ రాజు) సర్వసిద్ధి నాని, రామారావు, గ్రంధి చంటి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు దేవస్థానం ఆస్థాన పండితులు వఝుల బాల గణేష్ అన్న సమారాధన కార్యక్రమం జయప్రదం కావాలని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నేడు మహానాడు జయప్రదం చేయండి
టీడీపీ ఇంచార్జ్ పడాల భూదేవి

విశాలాంధ్ర - పాలకొండ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, నటరత్న స్వర్గీయ నందమూరి తారక రామారావు పుట్టినరోజు వేడుకల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాను సారం బుధవారం (21.05.2025) ఉదయం 9.30 గంటలకు మన పాలకొండ నియోజకవర్గంలో సీఏల్ నాయుడు కళ్యాణ మండపంలో "మినీ మహానాడు-2025" నిర్వహించబడును. కాబట్టి పార్టీలో వివిధ హెూదాలలో పని చేస్తున్న నాయకులు, తెలుగుదేశం కుటుంబ సభ్యులు, పాలకొండ నియోజక వర్గంలో నాలుగు మండలాల ముఖ్య నాయుకులు, టౌన్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై పై కార్యక్రమం జయప్రద చేయాలని టీడిపి పాలకొండ నియోజకవర్గం ఇన్చార్జి పడాల భూదేవి పిలుపునిచ్చారు.

నగర పంచాయతీ పరిధిలో సమస్యలు తక్షణమే పరిష్కరించండి : సీపీఐ

విశాలాంధ్ర - పాలకొండ : పాలకొండ పట్టణ పరిధి 6, 7 వార్డులలో యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టి ఆ ప్రాంత వాసుల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో మంగళ వారం నగర పంచాయతీ కార్యాలయం ముందు ఆయా వార్డు ప్రజలతో ధర్నా కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా సీపీఐ పార్టీ నియోజకవర్గ బాధ్యులు బుడితి అప్పలనాయుడు మాట్లాడుతూ ఈ రెండు వార్డుల మధ్యలో తోటపల్లి కాలువ లో తుప్పలు డొంకలతో పూర్తిగా కప్పి వేయబడ్డది అనిదానివల్ల విపరీతమైన దోమలు, క్రిమి కీటకాలు, ప్రాణాంత కమైన సర్పాలు విష జంతువులు నిలయంగా మారిందని గత 40 రోజుల క్రిందట కాలువ ఆక్రమణలు తొలగించుట కొరకు ఏర్పాటు చేసిన జేసిబి ద్వారా కొద్ది భాగంలో పనులు ప్రారంభించడంతో కాలువలో ఉన్న మట్టి అంతా కాలువ గట్టుపై వేయడంతో వీధి వాసులు అందరికీ అవసరమైన వీధి కొళాయిలు వద్ద త్రాగు నీరు పట్టేటప్పుడు తుప్పలు, డొంకలలో మధ్య నుంచి వస్తున్న కంటికి కనిపించని మరియు దోమలు నీరుతో పాటు మంచి నీరు పట్టే కుండలలో పడుతున్నాయి. కావున పూడిక కు మరియు కాలవలో ఉన్న తుప్పలు, డొంకాలను తొలగించి విష సర్పాలతో మా వీధి వాసులకు కలుగుతున్న ప్రాణభయాన్ని తొలగించ వలసిందిగా కోరుతున్నాము. అలాగే రెండు వార్డులు పరిధిలో వీధి దీపాల నిర్వహణ బ్లీచింగ్ జల్లించడం అలాగే పబ్లిక్ కొళాయి మరమత్తుల కగురైంది వెంటనే బాగు చేసి అందుబాటులోకి తేవాలని దోమల నివారణకు పాకింగ్ యంత్రం ద్వారా నివారణ చేయాలని కమిషనర్ రత్న రాజుకు సమస్యలతోకూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏడవ వార్డు వీధివాసులు కే.లక్ష్మి, పొట్నూరు శోభారాణి, ఈశ్వరరావు, పుణ్యవతి, లక్ష్మి, లలితా కుమారి, రాకేష్ చంద్ర మౌళి, రెండు వార్డుల ప్రజలు తదితరులు ఉన్నారు. అందుకు స్పందించిన కమిషన రక్షణమే కాలువ గట్టుపై వేసిన పూడికలను తొలగిస్తాను, తోటపల్లి కాలువలో జంగిల్ క్లియరెన్స్ చేస్తాను, పాడైపోయిన వీధిలైట్లు బాగు చేస్తాను, ఆ ప్రాంతంలో బ్లీచింగ్, పబ్లిక్ కొళాయిల నుండి మోటార్ ద్వారా నీరు తోడే వారిపై చర్యలు తీసుకుంటాను హామీ ఇచ్చారు.

అవినీతికి చిరునామా మాజీ ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : గత వైసిపి పాలనలో నియోజకవర్గంలో జోగారావు చేసిన అవినీతి, అక్రమాలు, భూ కబ్జా, చెరువుల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు,సెటిల్మెంట్లు, అన్నీ ఇన్ని కావని ,వాటన్నిటికీ సంబంధించి పూర్తి ఆధారాలు తన వద్ద ఉన్నాయని , ప్రజల ముందు ఉంచి మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు అక్రమాలకు నిరూపిస్తానని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. నిజాయితీగా రాజకీయం చేస్తున్న తనపై తప్పుడు ప్రచారాలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లేనని విజయ్ చంద్ర ఎద్దేవ చేశారు. మంగళవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అలజంగి జోగారావు ఆధార రహితంగా తనపై తప్పుడు విమర్శలు చేశారని దమ్ము ధైర్యం ఉంటే వాటిని రుజువు చేయాలని సవాల్ విసిరారు. బదిలీలకు డబ్బులు తీసుకుంటున్నట్లు ఆరోపించిన జోగారావు ఆధారాలు ఉంటే చూపాలని డిమాండ్ చేశారు. రెవిన్యూ రికార్డులు టాంపరింగ్ చేయమన్నట్లు తహసీల్దారుపై ఒత్తిడి తీసుకొచ్చినట్లు ఆరోపిస్తున్న మాజీ ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు రెవెన్యూ అధికారులపై చేస్తున్న ఫిర్యాదులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అవినీతి అధికారులను బదిలీ చేయించడం తప్పా అని ప్రశ్నించారు. గతంలో రెవెన్యూ అధికారులను బ్లాక్ మెయిల్ చేసి వందలాది పట్టాలు దోచుకున్న జోగారావుకు నిజాయితీపరులు అవినీతిపరులు గానే కనిపిస్తారని ఎద్దేవా చేశారు. జోగారావు కి ఉన్న స్త్రీ వ్యామోహం ఇటువంటిదో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసని అన్నారు. చెట్టుకు చీర కట్టినా చొంగ కార్చే అలజంగికి అందరూ వ్యభిచారులు గానే కనిపిస్తారని మండిపడ్డారు. రాత్రి అయితే పరాయి మహిళ పక్కన లేకుంటే ఆయనకు పూట గడవదని దుయ్యబట్టారు. బండి దేవరకొండ మైనింగ్ విషయంపైనా తప్పుడు విమర్శలు చేస్తున్నారని, ఆరోపణలను రుజువు చేస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని సవాల్ విసిరారు. వరద బాధితుల సహాయ నిధిని ముఖ్యమంత్రికి అందించలేదన్న ఆరోపణలను ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. దీనికి సంబంధించిన రసీదులను మీడియా ఎదుట ప్రదర్శించారు. వైసిపి చెందిన ఒక వ్యక్తి 10 వేల చెక్కును ఇచ్చారని అది చెల్లకపోవడంతో వెనక్కి ఇచ్చేసామని గుర్తు చేశారు. చంద్రబాబును విమర్శించిన వ్యక్తి నుండి డబ్బులు ఎలా తీసుకుంటామని ఆయన ప్రశ్నించారు 2009 ఎన్నికల్లో కేవలం 32 లక్షల ఆస్తిపాస్తులు మాత్రమే ఉన్నాయని అఫిడవిట్ ఇచ్చిన జోగారావు ఇప్పుడు 300 కోట్లకు పైగా ఆస్తులు ఎలా కూడ పెట్టారని నిలదీశారు. ఇటీవల రెండు కోట్లకు పైగా ఆదాయ పన్ను చెల్లించారని వివరించారు. ఆయన తనపై చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని అయితే జోగారావు చేసిన భూకబ్జాలకు అక్రమాలకు పూర్తి ఆధారాలు తన వద్ద ఉన్నాయని వెల్లడించారు. గతంలో బొత్స కుటుంబం కాళ్లు పిసికిన జోగారావు ఇప్పుడు చిన్న శ్రీను కాళ్లు పిసుకుతున్నారని ఆక్షేపించారు. ఉమ్మడి విజయనగరం జిల్లాను అడ్డగోలుగా దోచుకున్న చిన్న శ్రీను, బొత్స కుటుంబాన్ని తెగ పొగిడేస్తున్న జోగారావు, అవినీతి దందా అక్రమాల సామ్రాజ్యం ప్రజలందరికీ తెలుసునని తెలియజేశారు. ఇకపై జోగారావు కబ్జాకాండను మరింతగా వెలికి తీస్తానని ఎమ్మెల్యే విజయ చంద్ర తీవ్ర స్వరంతో హెచ్చరించారు. అవినీతి చిట్టాను ప్రజల ముందు ఉంచుతానని ఎమ్మెల్యే బోనాల విజయ్ చంద్ర అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆ పార్టీ నాయకులు గొట్టాపు వెంకట నాయుడు, రవి కార్యకర్తలు ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయం చేయండి
రసాయన ఎరువులు మానండి

మాడుగుల - విశాలాంధ్ర : మాడుగుల మండలం లువ్వాసింగి పంచాయితీ సంగులోయా గ్రామాఖ్య సంఘాల రైతులతో రైతు సాధికార సంస్థ సిబ్బంది మరియు స్థానిక సర్పంచ్ ఆధ్వర్యం లో ప్రకృతి వ్యవసాయం పై స్వయం సహాయక సంఘాల రైతులతో అవగాహన సదస్సు ,గ్రామస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యమంలో బాగం గా యూనిట్ ఇంచార్జి మేడ ప్రసాద్ మాట్లాడుతూ పూర్వ కాలంలో ఎటువంటి రసాయన ఎరువులు పురుగు మందులు పంట పొలాల్లో వాడే వారుకాదనీ అందుకే ఆనాడు పెద్దలు ఖచ్చితంగా 100 సంవత్సరాలు పైబడి ఎటువంటి రోగాలు లేకుండా జీవించేవారని, ప్రస్తుత కాలంలో అభివృద్ధి చెందు తున్న రసాయన కారకాలు, వాడడం వలన, విషపూరిత మైన రసాయన వ్యవసాయం చేయడం వలన ఆ పంట మనం తిన్నడం వలన అనేక రోగాల బారిన పడు తున్నామని, 60సంవత్సరాలు దాటి బ్రతకడంలేనీ పరిస్థితి అని చాలా అనారోగ్యాల తో బ్రతుకు తున్నామని, ఇప్పుడు తిన్నే ప్రతి ఆహార పదార్థాలు విశాపురితమైన రసాయనలతో పండినవేనన్నారు ,ఆ రోజులో గిరిజనులంతా పోడు లో. సెనులో. గరువులో. దొడ్లలో 20 నుండి 30రకాల పంటలు వేసి మంచి ఆరోగ్యమైన పంట పండించి తినేవారనీ, నేడు దేశియా విత్తనాలు వదిలి హైబ్రేడ్ విత్తనాలతో కేవలం ఏక పంట మాత్రమే పండిస్తున్నారనీ ,వాటి వలన భూమిసారం పోయి భూమిని నాశనం చేస్తూ ఆరోగ్యాలు పాడుచేసుకుంటున్నామన్నారు ,కావున ఇకపై నుండి రసాయనఎరువులు, విషపూరిత పురుగు మందులు, డి ఏ పి. యూరియా వంటి ఎరువులు వదిలి ప్రకృతి సిద్ధంగా ఆవు పేడ. ఆవు మూత్రం తో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఘన. ద్రవ జీవామృతాలు తయారు చేసుకొని మంచి ఆరోగ్యమైన పంటలు పండించి రైతులంతా ఆరోగ్యాంగా ఉండాలని మనకున్న భూమి లో, పి ఏం డి ఎస్. అంటే తొలకరి వర్షం ల కంటే ముందు మొదటి దుక్కిలో 25నుండి 30రకాల అనేక జాతుల విత్తనాలు ఎకరానికి కనీసం 12నుండి 15కేజీలు జల్లుకొని భూమిని సారవంతం చేసుకోవాలని రైతు లకు సాధికార సంస్థ యూనిట్ ఇంచార్జి మేడ. ప్రసాద్ చూచించారు,ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొండపల్లి. సత్యనారాయణ గారు, ఐ సి ఆర్ పి ఎస్ కొండబాబు, బొంజుబాబు, సురేష్, డిల్లి బాబు, లక్ష్మయ్య, సత్య, మత్యమ్మ, హిందూమతి, మహిళ సంఘాలు రైతులు పాల్గొన్నారు.

తెదేపా మరింత బలోపేతానికే గ్రామ కమిటీలు
క్లస్టర్ ఇంచార్జ్ భీమన్న

విశాలాంధ్ర - చింతపల్లి : గ్రామస్థాయి నుంచి తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు గ్రామ కమిటీలు ఎంతగానో దోహద పడతాయని ఆ పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ వంతల భీమన్న అన్నారు. ఆ పార్టీ పాడేరు నియోజక వర్గం ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు స్థానిక మండల అధ్యక్షుడు కిలో పూర్ణ చంద్రరావు సూచనలతో చౌడుపల్లి పంచాయితీ కేంద్రంలో మంగళవారం ఆ పార్టీ సీనియర్ నాయకులు గొల్లోరీ మంగు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వీరబాబు ల ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ నూతన అధ్యక్ష ఉపాధ్యక్షులుగా కొర్ర మధు,, గడుతూరి బుజ్జిబాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే మన్య ప్రాంతంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయి అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో ఈ ప్రాంతంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో మండలంలో అన్ని సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకునేందుకు గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బరోపేతం చేసేందుకు గ్రామ కమిటీ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు, ఈ కార్య క్రమంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి శెట్టి నాగేశ్వరరావు, చౌడుపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యుడు చితుకుల దొర, నాయకులు ఎస్ నాగం నాయుడు, గోసరెడ్డి సోమేశ్వరరావు, యూనిట్ ఇంచార్జ్ లోకేష్, గణపతి, బాలరాజు, సీతారాం, ప్రసాద్, రాము కృష్ణ, చంటిబాబు, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, ప్రజా సంఘాల మధ్య వైరుధ్యం తగదు

విశాలాంధ్ర - జి.మాడుగుల : అల్లూరి జిల్లాలో అమలు కానీ ఆదివాసీ భూ చట్టాలు, హక్కుల గురించి, పాడేరు ఐటీడీఏ లో జరుగుతున్న అవినీతి అధికారుల గురించి, సంవత్సరాలుగా ఒకే కార్యాలయంలో తిష్టవేసిన ఉద్యోగుల గురించి, ఆశ్రమ పాటశాలల్లో విద్యార్థుల మరణాలపై డి.ఎల్.ఓ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఆధారాలతో ఇటీవల విడుదల చేసిన కరపత్రాన్ని తప్పు పడుతూ, ఐటీడీఏ రజనిని గిరిజన ఉపాధ్యాయ సంక్షేమ సంఘం వెనికేసుకు రావడం ఆదివాసి ఉద్యమాలకు గొడ్డలి పెట్టు అని డి.ఎల్.ఓ సలహాదారులు మాణిక్యం అన్నారు.ఆదివాసీ ప్రజా ఉద్యమ సంఘాలకు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల మధ్య అంతరం ఉండటానికి వీల్లేదని అది ఆదివాసీ ఉద్యమాల ఉనికికే అత్యంత ప్రమాదకరమని ఉద్యమ సంఘాలకు మాణిక్యం ఒక ప్రకటనలో హెచ్చరించారు.ఆదివాసీ హక్కులు, చట్టాల అమలుకై ఒక ఆశయంతో, సిద్ధాంతంతో సుదీర్ఘ పోరాటం చేస్తున్న డి.ఎల్.ఓ సంస్థపై మేధావుల సముదాయంతో నిండి ఉన్న ఉపాధ్యాయ సంక్షేమ సంఘం పత్రిక ముఖంగా సమాజానికి తప్పుడు సంకేతాలివ్వడం ఎంత వరకు సమంజ సమని అన్నారు. గతంలో విద్యార్థి, ప్రజా ఉద్యమాలను నడిపిన ఘనత, చరిత్ర ఉద్యోగ ఉపాధ్యాయా సంఘాలకు నాయకులకు ఉన్నదని, కానీ నేడు ఉపాధ్యాయ సంఘాలు ప్రజా ఉద్యమాలపై భిన్నంగా వ్యవహరించడం సరికాదని, చాలా విచిత్రంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేసారు. డి.ఎల్.ఓ రిలీజ్ చేసిన కరపత్రంలో అంశాలపై విషయ సేకరణకు చాలా సమయం పట్టిందని, సమాచార హక్కు చట్టం ప్రకారం చాలా విషయాలు సేకరించి క్షేత్ర స్థాయిలో అవి నిజామా, కాదని పరిశీలించి నిర్ధారించుకోవడానికి సంవత్సర కాలం పట్టిందని అన్నారు.ఒక జిల్లా కలెక్టర్ గారిపై రాష్ట్ర ముఖ్య మంత్రి గారికి, డి.ఎల్.ఓ పిర్యాదు చేసిందంటే ఆషామాషి కాదు కదా, ఉపాధ్యాయ సంఘ మేధావులు అర్ధం చేసుకోవల్సిందని, అనవసరంగా జిల్లా కలెక్టర్ పై కరపత్రం విడుదల చేయగలమా? చేస్తారా ఆలోచించాలని అన్నారు. ఇరవై ఐదు మంది సీనియర్ లిస్ట్ లో ఇరవై రెండవ స్థానంలో ఉన్న గిరిజనేతర రజని గారిని బాధ్యతలు అప్పగించడమంటేనే ఆదివాసీ ను, సీనియర్ %ారాంబొాం% ను కించపరచడమని అన్నారు. అంతే కాకుండా సమీక్ష సమావేశల్లో సీనియర్ మోస్ట్ హెడ్మాస్టర్లను సహితం కామన్ సెన్స్ లేకుండా కించపరిస్తూ అవమానకరంగా మాట్లాడ్డం, అనేక మంది హెచ్ ఎమ్ లను, వార్డన్ లను వేదించడం ఇవన్నీ అక్షరాలా నిజమేనని అలాంటి అధికారిని గొప్పవ్యక్తని మేధావులతో కూడిన ఉపాధ్యాయ సంఘం, చరిత్ర కలిగిన ఉపాధ్యాయ సంఘం వంతపాడటం సరికాదు, శోషనీయమని మాణిక్యం అన్నారు. 5వ షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాలు మాకే దక్కాలని దేశ ఆదివాసులు, నిరుద్యోగ యువత పోరాటాలు చేస్తున్న క్రమమంలో యువతకు ఉద్యోగ మేధావులు సరైన దిశా నిర్దేశం చేయాల్సిన అవసరమున్నది. ఆదివాసులెదుర్కొంటున్న తాత్కాలిక సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేస్తూనే, దీర్ఘకాలిక సమస్యల పరిష్కార దిశగా అన్ని వర్గాలను కలుపుకొని స్వయంపాలన రాజ్యాధికారం కోసం పోరాటం చేస్తున్న డి.ఎల్.ఓ సామాజిక దృక్పధన్ని అర్థం చరసుకోవాలని ఉపాధ్యాయ సంఘ మిత్రులకు డి.ఎల్.ఓ రాష్ట్ర సలహా దారులు సూచించారు. ఉద్యమాల్లో తొందర పాటు విమర్శలకు వీల్లేదని అన్నారు.

అఖిల భారత సమ్మెను జయప్రదం చేయండి
సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పోతురాజు

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : అఖిలభారత సమ్మెను కార్మిక వర్గం అంతా కలిసి జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.బి.పోతురాజు అన్నారు. మండల కేంద్రంలోని మంగళవారం మూడు రోడ్ల కూడలి వద్ద ఆశ వర్కర్లతో నిరసన కార్యక్రమం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ను వెంటనే రద్దు చేయాలని, కార్మికుల కనీస వేతనాలు 26వేల రూపాయలు చెల్లిం చాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

24న బహిరంగ వేలం

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : స్థానిక పురపాలక సంఘం ఆధీనములో ఉన్న ఐ.డి.యస్.యమ్.టి. షాపు రూములలో ప్రస్తుతము ఖాళీగా యున్న షాపు నెం. 22, 32, 34, 35, 44, 46, 48 షాపు రూములను గుత్త నిబంధనల ప్రకారము గుత్తకు ఇచ్చుటకు శనివారం ఉదయం గం.11.00ని.లకు పురపాలక సంఘ కార్యాలయ ఆవరణ యందు బహిరంగ వేలం నిర్వహించబడునని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆశక్తి గల వారు సదరు బహిరంగ వేలంలో పాల్గొనాలని పూర్తి వివరముల నిమిత్తము కార్యాలయము పని గంటలలో రెవెన్యూ సెక్షనులో సంప్రదించ గలరన్నారు. పైన తెలిపిన షాపులకు కేటగిరీలు వారీగా రెండేసి సాల్వెన్సీలు సంబంధిత వేలం తేదీకి 3 రోజులు ముందుగా తీసుకొని రెవెన్యూ సెక్షనులో దఖలు పరిచి వేలంలో పాల్గొనాలన్నారు.

వాహనాలు తనిఖీ...

విశాలాంధ్ర - పాలకొండ : పాలకొండ పట్టణ పరిధి వీరఘట్టం రోడ్ లో మంగళవారం ఎస్సై ప్రయోగం మూర్తి ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ లు నిర్వహించారు వాహనదారుల తాలూకా ధ్రువపత్రాలను పరిశీలించారు అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కూడా చేపట్టారు ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నవోదయం 2.0 కార్యక్రమం
ద్వారా నాటుసారా నివారణ

విశాలాంధ్ర - సీతానగరం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమంలో భాగముగా నాటుసారా రహిత గ్రామాలుగా మండలాలుగా, రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని సీతానగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి.పద్మావతి అన్నారు. మంగళవారం సీతానగరం మండలం ఎంపీడీఓ కార్యా లయం నందు మండల ఎంపీపీ, ఎంపీడీఓ తహ సీల్దార్, ఎస్ఐ, ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సిబ్బంది, గ్రామ సర్పంచ్ లు, ఎంపీటీసీలు సమక్షంలో నాటు సారా రహిత మండలంగా ధ్రువీకరించడం అయినది.

మన్య ప్రాంతంలో సీపీఐ బలోపేతానికి కృషి చేయండి

విశాలాంధ్ర - చింతపల్లి : మన్య ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు గ్రామ స్థాయిలో శాఖ కార్యదర్శులు కృషి చేయాలని ఆ పార్టీ చింతపల్లి మండల కార్యదర్శి పేట్ల పోతురాజు అన్నారు. మండలం లోని లోతుగెడ్డ పంచాయతీ బౌర్తి గ్రామంలో మంగళవారం శాఖ కార్యదర్శిల సమావేశం నిర్వహించారు. ముందుగా బౌర్తి శాఖా కార్య దర్శిగా పోత్తూరు చిన్నారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే క్రమంలో శాఖ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్యం ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు శాఖ కార్యదర్శులతో పాటు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు గెమ్మెల కుజ్జన్న, సుబ్బారావు, కామేశ్వరరావు, మల్లేశ్వరరావు, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి
రాష్ట్ర జీసీసీ మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్

విశాలాంధ్ర - కొయ్యూరు అల్లూరి జిల్లా : కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర జిసిసి మాజీ చైర్మన్ రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎం వివి ప్రసాద్ అన్నారు. మంగళవారం రేవళ్ళు పంచాయతీ లో రేవళ్ల కాలనీ, శాంతి నగరం గ్రామా ల్లో పది లక్షల రూపాయలు నిధులతో 300 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణపు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం వి వి ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నారు. దీనిలో భాగంగానే మన్యంలో అనేక గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణాలు పూర్తిస్థాయిలో జరుగుతుందన్నారు. అనంతరం గ్రామంలో యువకులకు వాలీబాల్ కిట్లను ఎం వి ప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే శాంతి నగరంలో నెలకొన్న సమస్యలను ఎంవివి ప్రసాద్ దృష్టికి గ్రామస్తులు తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జనుమూరి వెంకటలక్ష్మి, కూటమి నాయకులు మేడిపోయిన చిన్న, కొయ్యూరు సర్పంచ్ మాకాడ బాలరాజు ఐటిడీపీ ఇన్చార్జ్ కురుజు శ్రీను మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోటా దొరబాబు మేడియిన సత్తిబాబు, మట్టపర్తి అప్పల రాజు, బేతాళ అప్పారావు, స్వామి బాచి జ లుమూరు చంద్ర శేఖర్ జ లుమూరి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్లు రద్దు చేయాలి కనీస వేతనాలు అమలుచేయాలి

విశాలాంధ్ర - బలిజిపేట : దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9 కి వాయిదా పడిన నేపథ్యంలో దేశవ్యాప్త కార్మిక, కర్షక సంఘాలు చేపడుతున్న నిరసనలలో భాగం మంగళవారం మే 20 సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బలిజిపేట బస్టాండ్ దగ్గర నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా లిసిఐటియు జిల్లా కమిటీ సభ్యులు దాలమ్మ, యు లక్ష్మి, మాట్లాడుతూలి కేంద్రంలో బిజెపి మూడవసారి అధికారం చేపట్టిన తర్వాత కార్మిక చట్టాలన్నింటిని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లు తీసుకొస్తున్నారు, లేబర్ కోడ్లు అమలు చేస్తే కనీసం కార్మికులు తమ సమస్యలపై నిరసన కూడా తెలియజేసే అవకాశం కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే దేశంలో కనీస వేతనాలు అమలు కాక, ఉద్యోగ భద్రత లేక కార్మికులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వీరి సమస్యలపై నిరసన తెలుపుకు నే అవకాశం కూడా కోల్పోతారని, ఇది ఒకరకంగా దేశంలో నిరంకుశ విధానాలను అవలంబించడ మేనని ఆందోళన వ్యక్తం చేశారు ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జూలై 9న సమ్మె చేపట్టనున్నట్టు తెలిపారు, ఆ సమ్మె జయప్రదానికి కార్మిక వర్గం సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు ఇందిరా సావిత్రి రాంబాబు భానుమూర్తి పై సుబ్బయ్య సత్యనారాయణ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కామ్రేడ్ కారం శిరమయ్య వర్ధంతి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని చిన్న మట్టపల్లి గ్రామంలోని దివంగత కామ్రేడ్ కారం శిరమయ్య జ్ఞాపకార్థం నిర్మించిన స్థూపం వద్ద వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన సతీమణి కారం ముత్తమ్మ, సున్నం రాజయ్య సతీమణి చుక్కమ్మ, ఎంపీపీ కారం లక్ష్మి, సిపిఎం నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి, కొబ్బరి కాయలు కొ ట్టి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండానుఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సోయం చినబాబు ఎగరవేశారు. అనంతరం పోడియం శ్రీరామమూర్తి అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో చినబాబు మాట్లాడుతూ శిరమయ్య మన నుండి భౌతికంగా దూరం అయి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా ఈ ప్రాంత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే ముద్రవేసుకున్నారని అన్నారు.తన పట్టుదల ముక్కుసూటి తనం, ప్రజా సమస్యల పట్ల అంకితభావం అతని ప్రత్యేకతలు అని కొనియాడారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పులి.సంతోష్ కుమార్ మాట్లాడుతూ అనతి కాలంలో బొజ్జి,రాజయ్య, సత్యనారాయణ మనకు దూరం అయినా వారి స్ఫూర్తి తో పార్టీని ముందుకు తీసుకు వెళుతున్నామని,వారి ఆశయాలే మనకు ఎప్పటికీ మార్గమని అన్నారు,కమ్యూనిస్టుల చరిత్ర లో వారి సారథ్యంలో నిర్వహించిన భూపోరాటాలు,తునికి ఆకు పోరాటాలు, పోడు భూముల పోరాటాలు,వెదురు కార్మికుల పోరాటాలు మరువలేనివి అని వాపోయారు,కేంద్ర ప్రభుత్వ మతతత్వ విధానాల వలన దేశంలో మతం పేరుతో ప్రజలు వర్గాలుగా విడిపోయే పరిస్థితి దాపురించిందని ఇది చాలా ప్రమాదమని ప్రజలు గమనించాలని అన్నారు. ఈ ప్రాంతంలోని ప్రజలు పోలవరం ప్రాజెక్టు వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రతి ఒక్క నిర్వాసితునికి పునరావాసం నష్ట పరిహారం కల్పించాలని,రాష్ట్ర ప్రభుత్వం 3 జీఓను తక్షణమే తీసుకువచ్చి గిరిజన ప్రాంతంలో అన్ని రకాల ఉద్యోగ ఉపాధి అవకాశాలు నూరు శాతం గిరిజనుల తోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో, ఎంపీటీసీ పూనేం ప్రదీప్ కుమార్, కారం సుందరయ్య, కుంజా.నాగిరెడ్డి, తుర్రం.బాబురావు, సీరపు.తాతబాబు, గూటాల.శ్రీనివాసరావు, సున్నం.నాగయ్య, గ్రామస్తులు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కెప్టెన్లకు కనీస వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర - బెలగాం : తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ (102) సర్వీసులలో పని చేస్తున్న కెప్టెన్లకు కనీస వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎపి తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ ఎంప్లాయిస్ 102 యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా మంగళవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యా లయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభికకు మెమోరాండం అందచేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి వై. మన్మధరావు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ జెఎసి జిల్లా కన్వీనర్ బివి రమణ మాట్లాడుతూ 2015వ సం. నుండి ఈ తల్లి బిడ్డల ఎక్స్ప్రెస్ విధానాన్ని అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఇది ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, ఇంతటి ప్రాముఖ్యత కలిగిన వ్యవస్థలో పనిచేస్తున్న కెప్టెన్ లకు కనీస వేతనాలు చెల్లించకపోవడం, ఉద్యోగ భద్రత కల్పించకపోవడం విచారకరమన్నారు. ప్రైవేట్ సర్వీస్ ప్రొవైడర్లు ఈ సర్వీస్ ని నిర్వహించడం వలన వారు జీతాలు సకాలంలో చెల్లించడం లేదని కనీస వేతనం అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రావిడెంట్ ఫండ్ మొత్తాన్ని సర్వీస్ ప్రొవైడర్ల వాటా కూడా చెల్లించకుండా కార్మికులతోనే కట్టించుకోవడం దుర్మార్గమన్నారు. వీరందరికీ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కనీస వేతనం రూ.18,500 చెల్లించాలని, ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ఇప్పటికే అనేక దఫాలుగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందని అయినప్పటికీ స్పందన లేని పరిస్థితిలో నేటి నుండి తల్లీబిడ్డ ఎక్స్ప్రెస్ సర్వీస్ లను రాష్ట్రవ్యాప్తంగా నిలుపుదల చేసి తమ నిరసన తెలియజేస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ సర్వీసులో పనిచేస్తున్న ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ ఎంప్లాయిస్ (102) యూనియన్ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు పి. శ్రీధర్ రావు, ఉపాధ్యక్షులు వంగల వాసు, కోశాధికారి బి. లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో మ్యూజికల్ చైర్ పోటీలు



విశాలాంధ్ర - దుంబ్రిగుడ : మండల కేంద్రం శాఖ గ్రంథాలయంలో సమ్మర్ విజ్ఞాన శిబిరంలో భాగంగా గ్రంథాలయాధికారిని శెట్టి. సునీత ఆధ్వర్యంలో విద్యార్థులకు మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం శాఖ సిబ్బంది సుబ్బారావు పాల్గొన్నారు.

అకస్మాత్తుగా పోలీస్ స్టేషన్‌లు తనిఖీ

విశాలాంధ్ర - అరకులోయ : అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ అరుకు సర్కిల్ పరిధిగల అరకులోయ, డుంబ్రిగూడ, అనంతగిరి మరియు అరకు సర్కిల్ కార్యాలయంలో మంగళవారం అకస్మాత్తుగా తనిఖీ చేసి రికార్డ్స్ లను పరిశీలించారు. అలాగే పెండింగ్ కేసులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. గంజాయి రవాణా అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని, గంజాయిని ఉద్దేశించి వాహనాలను ప్రతిరోజు ముమ్మరంగా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. గ్రామాలలో సందర్శించి ప్రజలకు చెడిపి, చిల్లంగి మరియు మూఢ నమ్మకాల గురించి అవగాహన కల్పించాలని ఎస్పీ సంబంధిత స్టేషన్ హౌస్ ఇంచార్జి లకు తెలియ పరిచినారు. ఈ ఇన్స్పెక్షన్ లో పాడేరు డిఎస్పి షేక్ షహబాద్ అహ్మద్ , అరకు సర్కిల్ సిఐ ఎల్. హిమగిరి, అరకు ఎస్సై జి గోపాల్ రావు. అనంతగిరి ఎస్సై శ్రీనివాస రావు, మరియు డుంబ్రిగూడ ఎస్ఐ పాపి నాయుడు సిబంది పాల్గొన్నారు.

తెలుగు ప్రజల ఆశాజ్యోతి ఎన్టీఆర్

విశాలాంధ్ర - రంపచోడవరం : తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు రంపచోడవరం నియోజకవర్గంలో మినీ మహానాడు కార్యక్రమం ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ దంపతులు ఆధ్వర్యంలో ఈ రోజు ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ సెంటర్ వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దంపతులు, మాజీ ఎమ్మెల్యేలు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నంబాబూ రమేష్, పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడి నుంచి తెలుగుదేశం పార్టీ శ్రేణులతో ర్యాలీగా బయలుదేరి సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే శిరీష దేవి భర్త మఠం విజయభాస్కర్ తో పాటు పార్టీ శ్రేణులు పలువురు రక్త దానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం పార్టీ శ్రేణుల ను ఉద్దేశించి మాట్లాడుతూ రంపచోడవరం లో మన తెలుగుదేశం పార్టీ పసుపు పండగ మహానాడుకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మన ఎన్టీఆర్ కాలంలోనే గిరిజనాభివృద్ధి జరిగిందని అన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా అయిన తర్వాతే పేద ప్రజల కోసం కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని తీసుకువచ్చి పేద ప్రజల ఆకలని తీర్చారని పేర్కొన్నారు. పేదలు బాగుండాలని కూడు, గూడు, గుడ్డ ఉండాలని మంచి లక్ష్యంతో పార్టీని స్థాపించి, అతి తక్కువ కాలంలోనే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చి నేటికీ తిరుగులేని పార్టీగా నిలిపిన అన్న నందమూరి తారకరామారావు ఎప్పటికీ శిరస్మరణీయులేనని అన్నారు. అదే తెలుగుదేశం పార్టీని నేటికీ కూడా తిరుగులేని పార్టీగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు నడిపిస్తున్నారని అన్నారు. ఆనాడు గిరిజన ప్రాంత ప్రజలు విద్యావంతులు కావాలన్నా ఉద్దేశంతో ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వంలోనే గురుకులాల విద్యాలయాలు స్థాపించిన ఘనత మన అన్న నందమూరి తారక రామారావు కే దక్కుతుందని అన్నారు. గిరిజనుల పూరి గుడిసెల్లో ఉంటున్నారని గ్రహించి పక్క గృహాలను మంజూరు చేశారని చెప్పారు. అదేవిధంగా రంపచోడవరం మహానాడు లో రంపచోడవరం పాడేరు జిల్లాగా ఉండటం వల్ల 300 కిలోమీటర్ల పైగా ప్రయాణించాల్సి వస్తుందని అందుకు రంపచోడవరాన్నే జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని, ఎన్టీఆర్ కి భారతరత్న ఇవ్వాలని తీర్మానం చేశామని పేర్కొన్నారు. అదేవిధంగా పోలవరం నిర్వాసితుల సమస్యలు పునరావాస, ప్యాకేజీ మంజూరు చేయాలని తీర్మానం చేశామని తెలిపారు. ఇలా నియోజకవర్గం లోని ముఖ్యమైన అంశాలపై తీర్మానం చేసి రాష్ట్ర మహానాడుకు నివేదిస్తామని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి అభ్యర్థుల గెలుపునకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో కూడా చంద్రబాబు కి, లోకేష్ కి, మీ ఎమ్మెల్యే నైనా నన్ను శిరీష దేవి కి మీయొక్క ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని కోరారు. మాజీ శాసనసభ్యులు, జిసిసి డైరెక్టర్ గొర్లె సునీత, నియోజకవర్గం పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాస్, శీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబూ రమేష్ లు మాట్లాడుతూ పేద ప్రజల కోసం తెలుగుదేశం పార్టీ చేసిన కృషి తెలుగు ప్రజలెవరూ మర్చిపోరని అన్నారు. తెలుగుదేశం పార్టీకి పునాదులు కార్యకర్తలే అని అన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన సుమారు 3000 మందికి భోజన సదుపాయాన్ని కూడా ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దంపతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణ రావు, వైస్ చైర్మన్ సలాది బాపిరాజు, వి ఆర్ పురం జడ్పీటిసి వి రంగారెడ్డి, ఎటపాక వైస్ ఎంపీపీ దొంతుమంగేశ్వరరావు, శివాజీ, జమాల్ ఖాన్, తెలుగుదేశం పార్టీ 11 మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, జర్తా వెంకటరమణ రెడ్డి, పల్లాల రమణారెడ్డి, పాము అర్జున్, కారం సురేష్ బాబు దొర, మర్రి చెట్ల వెంకటేశ్వరరావు, గురుకు శేష కుమార్, బరపాటి ప్రకాష్, పుట్టి రమేష్, ఇళ్ల చిన్నారెడ్డి, ఆచంట శ్రీనివాసరావు, దంతులూరి శివరామచంద్ర రాజు, కరకా వెంకటరమణ, గణజాల తాతారావు, ఎం కేశవ్, ఏ సత్తిబాబు, అడబాల బాపిరాజు, సత్యనారాయణ, కనిగిరి రాంబాబు, తైలం గంగాధర్, మధుసూదన్ రావు, ఏం బాబురావు, గురునాథరెడ్డి, షేక్ సుభాని, బిసెట్టి అప్పాజీ, పల్లాల రాజ్ కుమార్ రెడ్డి, ఎడవల్లి భాస్కరరావు, జి ప్రసాద్ ముప్ప శ్రీనివాస్ రావు వల్లభనేని చందు, బొర్రా నరేష్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.థ

మొండెంఖల్ పిహెచ్‌సీలో ఆరోగ్యవంతమైన శిశువు జననం

విశాలాంధ్ర - కురుపాం : మండలంలోని తొస్తాంగి గ్రామానికి చెందిన తోయక గాయత్రి పురిటి నొప్పులతో బాధపడుతూ మంగళవారం మొండెంఖల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేరింది. బిడ్డ బరువుగా ఉండి ఆపరేషన్ తప్పనిసరిగా అయినప్పటికీ వైద్యాధికారిణి బి. ప్రజ్ఞ చాకచక్యంగా వ్యవహరించి సాధారణ ప్రసవం చేయగా 3.7 కేజీల మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఈ సందర్భంగా వైద్య అధికారి మాట్లాడుతూ ఆపరేషన్ తప్పనిసరి అయినప్పటికీ తమ సిబ్బంది తాను కలిసి చాకచక్యంగా వ్యవహరించి సాధారణ ప్రసవం చేయించగలిగామని తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారని తెలిపారు. గిరిజన ప్రాంతంలో ఇటువంటి సాధారణ ప్రసవాలు చేయడం వైద్య అధికారికి పలువురు అభినందిస్తున్నారు.

చలివేంద్రం ప్రారంభించిన తహశీల్దార్

విశాలాంధ్ర - కురుపాం : యస్ సొసైటీ ఆధ్వర్యంలో రస్తాకుంటు బాయి సచివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన మజ్జిక చలివేంద్రాన్ని తహసీల్దార్ రమణమ్మ మంగళవారం ప్రారంభించారు , ఆమె మాట్లాడుతూ ప్రయాణీకుల రద్దీ, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజలకు దాహం తీర్చటానికి చలివేంద్రం ఏర్పాటు చేయటం అభినందనీయం అని ముఖ్యంగా ఈ వేసవి తీవ్రత లో శరీరంలో నీటి శాతం తక్కువ అవ్వకుండా తరచూ మంచి నీరు, మజ్జిక తీసుకోవాలని సూచించారు. యస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్ మాట్లాడుతూ దాతల సహకారంతో చలివేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని వీటిని స్థానిక యువత బాధ్యతగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరిక సునీత, మాజీ సర్పంచ్ పత్తిక మాసయ్య, పొడి మాజీ సర్పంచ్ రంగా రావు, స్థానిక యువత, మహిళలు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

నాయకురాలిగా కాదు... ప్రజా సేవకురాలిగా పని చేస్తా

రాష్ట్ర విప్ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి

విశాలాంధ్ర - కురుపాం : నియోజకవర్గ నాయకురాలిగా కాకుండా ప్రజా సేవకురాలిగా తాను పనిచేస్తానని, ప్రతీ ఒక్క నిరుపేదకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా అందించే సంక్షేమ ఫలాలు అందిస్తూ, ఆర్థికంగా అభివృద్ధి చెందేలా పని చేయటమే కూటమి ప్రభుత్వం ఏకైక లక్ష్యం అని రాష్ట్ర విప్ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. మంగళవారం గుమ్మలక్ష్మీపురంలో ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అధ్యక్షతన కురుపాం నియోజకవర్గ మినీ మహానాడు నిర్వహించారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర విప్ మాట్లాడుతూ నిరుపేదలకు కూడు, గుడ్డ, నీడ అందించాలని ఆశయంతో ఆనాడు స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని, పేదల కోసం తెలుగుదేశం పార్టీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. నేను టీడీపీ కార్యకర్తను అని గర్వంగా చెప్పుకునే పార్టీ తెలుగుదేశం పార్టీ అని అటువంటి తెలుగుదేశం పార్టీలో ఉంటూ ప్రజలకు సేవ చేయడం మనందరి అదృష్టమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలని సూచించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు శక్తి వంచన లేకుండా పని చేసి ప్రభంజనం సృష్టించాలని కోరారు. గత పదేళ్లుగా కురుపాం నియోజకవర్గంలో మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్పశ్రీవాణి నివేదిక విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎత్తు గడలకు పోయి వివాదాలు పాలుకావద్దని సూచించారు. మినీ మహానాడులో నియోజకవర్గం పరిధిలోని 14 అభివృద్ధి అంశాలపై నియోజకవర్గ పరిశీలకులు ఆరేటి మహేష్ ఆధ్వర్యంలో తీర్మానం చేశారు. ఏఎంసి చైర్మన్ కద్రక కళావతి, మాజీ ఎఎంసి చైర్మన్‌లు డొంకాడ రామకృష్ణ, కోలా, రంజిత్, కన్వీనర్‌లు కెవికొండయ్య, శేఖర్ పాత్రుడు, పల్లరాంబాబు ,పాడి సుదర్శన్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ వెంకటనాయుడు, మాజీ ఎంపీపీలు పురుషోత్తమ, పొట్నూరు వెంకటనాయుడు, ట్రైకార్ డైరెక్టర్ పువ్వల లావణ్య, కొప్పలవెలమ కార్పొరేషన్ డైఈ అక్కేన మధుసూదన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా శాంతి దుర్గమ్మ జాతర

అమ్మవారిని దర్శించుకున్న ధార్మిక సంస్థల సేవా ప్రతినిధులు

విశాలాంధ్ర - కొయ్యూరు : మండలంలోని చుట్టుబంధ గ్రామంలో వెలసిన శాంతి దుర్గమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఘనంగా ముగిసాయి. మండలంలోని కినపర్తి పంచాయతీ చుట్టుబంధ గ్రామంలో వెలసిన శాంతి దుర్గమ్మ అమ్మవారి జాతర మహోత్స వాలను ఆలయ ధర్మకర్త, సేవకురాలు వరలక్ష్మి ఆధ్వర్యంలో గత 25 ఏళ్లుగా ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు. అమ్మవారి జాతర సందర్భంగా డప్పు వాయిద్యాల నడుమ అమ్మవారి ఘటాలను ఘనంగా ఊరేగించారు. చుట్టుపక్కల పలు గ్రామా లకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీక రించారు. మంగళవారం జాతర ముగింపు సందర్భంగా ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్, విశ్వహిందూ పరిషత్ జిల్లా సంయోజక్ ఈరే మల్లిబాబు, చింతపల్లి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ దుచ్చరి చిట్టిబాబు తదితర పలు ధార్మిక సంస్థల ప్రతినిధులు స్థానిక పెద్దలు శాంతి దుర్గ మును దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులందరికీ ఆలయ ధర్మకర్త వరలక్ష్మి గ్రామస్తులు అన్న సంతర్పణ చేశారు. దీంతో చుట్టుబంధ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

మాడుగులలో మార్మోగిన తిరంగా జెండా

మాడుగుల - విశాలాంధ్ర : ప్రకృతి అందాలకు నిలయంగా మారిన కాశ్మీర్లో, ఉగ్రముఖులు చేపట్టిన ఉగ్రదాడి కి నిరసనగా భారత ప్రభుత్వం పాకిస్థాన్ పై చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్థాన్ పై సాధించిన విజయాన్ని భారత ప్రజల తో పంచుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిలుపు నిచ్చిన తిరంగా యాత్ర ను, జీ మాడుగుల మండల కేంద్రంలో ఘనంగా జరిగింది.ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకొని, భారత సాయుధ దళాల పట్ల పౌరుల కృతజ్ఞతా భావాన్ని వ్యక్తపరచే రాజకీయేతర ఉద్యమంగా దేశవ్యాప్తంగా చేపట్టిన తిరంగా యాత్ర ప్రజల్లో దేశభక్తి రగిలిస్తోంది. ఈ క్రమంలో తెలుగుదేశం, బీజేపీ పార్టీ కూడా ఈ ఉద్యమానికి సంపూర్ణ మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా తిరంగా యాత్రలు నిర్వహిస్తోంది.జీ మాడుగుల ప్రధాన కూడలిలో జాతీయ జెండా చేతపట్టుకుని, కార్యకర్తల జాతీయ స్ఫూర్తిని నింపారు. వందలాది మంది పార్టీ కార్యకర్తలు, నియోజకవర్గ నాయకులు, ఈ యాత్రలో పాల్గొన్నారు. 'జై భారత్', 'జై వందే మాతరం' నినాదాలతో నగరం మార్మోగింది. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర ట్రైకర్ బోర్డ్ సభ్యులు పాడేరు అసెంబ్లీ బిజెపి ఇన్చార్జ్ కూడా కృష్ణారావు, రాష్ట్ర టిడిపి ఎస్టీ సెల్ కార్యదర్శి సోమల చిట్టిబాబు, టిడిపి మండల అధ్యక్షులు వి కొండలరావు, బిజెపి మండల అధ్యక్షులు రిమల కళ్యాణం, ఏంపిపి అప్పలరాజు జనసేన నాయకుడు వెంకటరమణ, బిజెపి నాయకులు అప్పలస్వామి, టిడిపి సర్పంచ్ సింహాచలం, కృష్ణమూర్తి ,ఎంపీటీసీలు అప్పారావు ,టిడిపి సీనియర్ నాయకులు విన్నయ్య ,భీమ్ బాబు , తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన శ్యామలాంబ సిరిమానోత్సవం

విశాలాంధ్ర - సాలూరు : సాలూరు ప్రజల ఆరాధ్య దేవత శ్రీశ్రీశ్రీ శ్యామలాంబ అమ్మ వారి సిరిమానోత్సవం మంగళవారం సాయంత్రం భక్త జన సందోహం మధ్య ఘనంగా ప్రారంభమైంది. వంశ పారంపర్యంగా వస్తున్న ఆచారం మేరకు ధనుంజయరావు (జన్నోడు) అమ్మవారి ప్రతి రూపంగా సిరిమానుపై ఆశీనుడు కాగా రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి సిరిమానును లాగి ఉత్సవాన్ని ప్రారంభించారు. అల్లు వీధి నుండి ప్రారంభమైన సిరిమాను శివాజీ బొమ్మ జంక్షన్ మీదుగా బోసుబొమ్మ జంక్షన్ వైపు వస్తున్న తరుణంలో రూరల్ సిఐ కార్యాలయం వద్ద సిరిమాను ముందు వెళుతున్న అంజలి రథం ఎడమ చక్రం ఇరుసు విరిగిపోయింది. దీనితో ఉత్సవానికి ఆటంకం ఏర్పడింది. అనుకున్న ప్రకారం సిరిమానోత్సవం ముందుకు సాగలేదు. ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులు ముందుగా అనుకున్న ప్రకారం ప్రారంభమైనప్పటికీ శివాజీ బొమ్మ దాటేసరికి జాప్యం జరిగింది. అదే సమయంలో పైన పేర్కొన్న అంతరాయం ఏర్పడింది. కమిటీ సభ్యుల నిర్ణయం మేరకు శివాజీ సెంటర్, బోసు బొమ్మ మీదుగా మెయిన్ రోడ్, డీలక్స్ సెంటర్, కోటవీధి, పెదకోమటి పేట, డబ్బివీధి మీదుగా బోసు బొమ్మ, శివాజీ సెంటర్ కి వచ్చి ఆలయం వద్దకు చేరుకోవాలి. ఈ మేరకు అర్ధరాత్రి 12 గంటలకు ఉత్సవం పూర్తయ్యేలా చూడాలని, ప్రజలకు కరంట్ సమస్య లేకుండ చూడాలని అనుకోగా అంతా రివర్స్ అయ్యింది. ముందుగా అనుకున్న సమయానికి సిరిమానోత్సవం పూర్తయ్యే అవకాశం లేదు. కమిటీ ప్రతినిధులు అంజలి రథం చక్రాన్ని యుద్ధ ప్రాతిపదికన మార్చే ప్రయత్నంలో ఉన్నారు. దీనితో ప్రధాన వీధులలో సిరిమానును తిలకించడానికి వేచియున్న భక్తులకు నిరాశే మిగిలింది. ఇదిలాఉండగా సిరిమాను ముందు వెళ్ళే బల్ల వేషాలు, కేరళా వాయి ద్యాలతో పాటు వివిధ రకాల వేషాలు, నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అయితే ఉదయం 12నుండి మెయిన్ రోడ్డు, నాయుడు వేధి, వెలమ పేట ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేసి రాత్రి 8.30కి తిరిగి ఇచ్చారు. దీనితో భక్తులు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసారు. చిన బజారు వద్ద కొంత మంది నిరసన వ్యక్తం చేస్తూ వెంటనే విద్యుత్ సరఫరా కావించాలని డిమాండ్ చెయ్యగా, ప్రత్యేక పోలీసులు కల్పించుకొని వారికి నచ్చ జెప్పి విరమింపజేసారు.

క్యాబినెట్లో ప్రస్తావించకపోవడం గిరిజనులకు తీవ్ర అన్యాయం

విశాలాంధ్ర - అరకులోయ : ఆదివాసులకు నూరు శాతం రిజర్వేషన్ నియామకాలు మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీపోస్టులు మినహాయించి ఏజెన్సీ స్పెషల్ డిఎస్సీ ఇవ్వాలని ఆదివాసులు ఆందోళ చేస్తున్న రాష్ట్ర కేబినెట్ సమావేశంలో చర్చ లేకపోవడాన్ని గిరిజనులకు తీవ్రంగా అన్యాయం మని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, మండల కార్యదర్శి గతుం బుజ్జిబాబు ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గిరిజన సంక్షేమ శాఖ సమీక్ష సందర్భంగా మూడు అప్షన్లు పరిశీలిస్తున్నట్లు ప్రక టించారని, ఆ దిశగా చర్యలు లేకపోవడం ఆదివాసులకు అన్యాయం చేయడమేనని అన్నారు. ఆదివాసులకు న్యాయం జరగాలంటే ఏజెన్సీ ప్రాంతంలో వందశాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 100 శాతం రిజర్వేషన్ ఉద్యోగ ఉపాధ్యాయ చట్టం చేస్తేనే జరుగుతుందని మిగతా ఆప్షన్లు అమలు చేస్తే ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. చంద్ర బాబు ఎన్నికల హామీ ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో వంద శాతం ఉద్యోగ ఉపాధ్యాయ నియామక చట్టం చెయ్యాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర కేబినెట్ సమావేశంలో మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ పోస్టులు మినహించాలని ఆదివాసులు డిమాండ్ చేస్తున్నా క్యాబినెట్ సమావేశంలో ఎటు వంటి చర్యలు తీసుకోక పోవడాన్ని ఆదివాసీ గిరిజన సంఘం తీవ్రంగా వ్యతిరేకించిందనీ, డీఎస్సీ దరఖాస్తు గడువు ముగిసిన ప్రభుత్వం జోక్యం చేసుకోలేదన్నారు. మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ పోస్టులు మినహించి ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని లేని పక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

సంక్షేమ పథకాల అమలు చేయడమే లక్ష్యం

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రతి పేదవాని కుటుం బానికి సంక్షేమ పథకాల అమలు చేయడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. మంగళవారం నాడు గుమ్మలక్ష్మీ పురంలో కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో కురుపాం నియోజకవర్గ మినీ మహానాడు పండుగ వాతావరణంలో నిర్వహించారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గూడు, గుడ్డ, నీడ అందించాలని ఆశయంతో ఆనాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారు. పేద వర్గాల కోసం తెలుగుదేశం పార్టీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం పరితపించే ఏకైక నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. అన్న నందమూరి తారక రామారావు ఆశయాలతో తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతుందని, కార్యకర్తల సంక్షేమ కోసం ఆలోచించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని, స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని మే 27, 28, 29 తేదీలలో రాష్ట్ర స్థాయి మహానాడు నిర్వహించడం, నియోజకవర్గ మరియు జిల్లాస్థాయిలో మినీ మహానాడు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. నేను టీడీపీ కార్యకర్తను అని గర్వంగా చెప్పుకునే పార్టీ తెలుగుదేశం పార్టీ అని అటువంటి తెలుగుదేశం పార్టీలో ఉంటూ ప్రజలకు సేవ చేయడం మనందరి అదృష్టమని తెలిపారు. మినీ మహానాడులో నియోజకవర్గం పరిధిలోని 14 అంశాలను తీర్మానం చేశారు. కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గ పరిశీలకులు ఆరేటి మహేష్, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జియో టవర్ చుట్టూ కంచె నిర్మించుకున్న గ్రామస్తులు

విశాలాంధ్ర - జీకే వీధి : మండలంలోని దేవరపల్లి పంచాయితీ మంగలపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన జియో టవర్‌కీ రక్షణగోడ ఏర్పాటు చేయకపోవడంతో ఇటీవల కరెంట్ షాక్ తగిలి గిరిజన రైతులకి చెందిన పశువులు మృత్యువాత తెలిసిన విష యమే. అయితే గ్రామస్తులకు దిక్కుతోచక కలిసికట్టుగా కట్టెలతో కంచె ఏర్పాటు చేశారు. ఈ టవర్ కు విద్యుత్ సరఫరా చిన్న ట్రాన్సార్మర్ కూడా ఉంది విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అవడంతో సుమారు 5 మేకలు,ఒక ఆవు మృత్యువాత వద్దాయి. ఆదివారం సాయంత్రం కొద్దిపాటి వర్షానికి మేతకు వెళ్లిన మూగజీవులు తిరిగి వస్తుండగా సుమారు 10 పశువుల వరకు షార్ట్ సర్క్యూట్ అయ్యాయిన విషయాన్ని గమనించిన పశువుల కాపరి విద్యుత్ సరఫరా నిలిపి వేయడంతో మూగజీవులు పెను ప్రమాదం నుంచి తప్పించు కున్నాయినీ ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు టవర్ చుట్టూ కట్టెలతో మంగళవారం శ్రమ దానంతో నిర్మించారు. జియో టవర్ లైన్ అధికారులకు రక్షణ గోడ ఏర్పాటు చేయాలని పలుమారులు విన్న వించుకున్న పట్టించుకోవడంలేదని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళపాలెం గ్రామస్తులు పెద్దలు పాల్గొన్నారు.

వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పిడుగుల సమయంలో సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలి

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లాలో రానున్న రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికల జారీ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలోని పలుచోట్ల ఉరుములు, మెరుపులు, పిడుగులు పడే అవకాశం ఉందన్నారు. ఆ సమయంలో ప్రజలు ఆరుబయట తిరగరాదని, పిడుగులు పడే సమయంలో దగ్గరలో గల సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని తెలిపారు. వాతావరణంలో మార్పులపై రాష్ట్ర విపత్తుల సంస్థ ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఫోన్ ద్వారా కూడా అందిస్తుందని, వాటి ఆధారంగా ప్రజలు అప్రమత్తమై సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని కోరారు. మీ ప్రాంతంలో పిడుగులు పడే అవకాశం ఉంది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడేప్పుడు చెట్లు, టవర్స్, పోల్స్, పొలాలు, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదు. సురక్షితమైన భవనాల్లో ఆశ్రయం పొందండని ఏపి విపత్తుల సంస్థ ఫోన్లలో అప్రమత్తం చేస్తుందని వాటిని ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికై ఉద్యమం : ఉపాధ్యాయ సంఘాలు

విశాలాంధ్ర - బెలగాం : పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాలతో వివిధ అంశాలు చర్చించినప్పటికీ, ఉపాధ్యాయ సంఘాలు లేవనెత్తిన యే అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోకుండా అసంబద్ధంగా ప్రభుత్వ ఉత్తర్వులను విడుదల చేయడాన్ని ఖండిస్తూ మే 21వ తేదీ ఉమ్మడి జిల్లాల డిఇఓ కార్యాలయాల ముట్టడిలో భాగంగా విజయనగరంలో ఉద్యమం చేపట్టనున్నట్లు పార్వతీపురం మన్యం జిల్లా ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి నాయకులు తెలిపారు. మంగళవారం సామాజిక మాధ్యమం ద్వారా జరిగిన సమావేశంలో యు.ఎస్.పి.ఎస్ నాయకులు కార్యాచరణ గురించి చర్చించారు. ఈ ఉద్యమ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఎప్పటికప్పుడు పాఠశాల విద్యా రంగంలో విఫల ప్రయోగాలు చేస్తున్న ప్రభుత్వ దమన నీతికి వ్యతిరేకంగా అందరూ కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఉన్నత పాఠశాలల్లో 1:30 నిష్పత్తి ప్రకారం అనగా 45 మంది విద్యార్థులు దాటిన తరువాత రెండవ సెక్షన్ను ఏర్పాటు చేయాలని, మోడల్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా స్కూల్ అసిస్టెంట్లను నియమించడం అశాస్త్రీయమైనదని, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు మాత్రమే పదోన్నతులు కల్పించి నియమించాలని సమాంతర మీడియం మరియు మైనర్ మీడియంలను కొనసాగించి స్టాఫ్ పాటర్న్ను కొనసాగించాలని, స్టడీ లీవ్లో ఉన్న వారి స్థానాలను ఖాళీగా చూపరాదని, ఫౌండేషన్ మరియు బేసిక్ ప్రాథమిక పాఠశాలల్లో 41 రోలు వద్ద 3వ పోస్టు ఇవ్వాలని, ఏప్రిల్ 23వ తేదీ రోల్ను పరిగణనలోకి తీసుకోవాలని, పి.హెచ్.సి కోటాలో ప్రిఫరెన్షియల్ కేటగిరీ వారికి ప్రాథమిక పాఠశాలలో 40శాతం, ఉన్నత పాఠశాలలో 50శాతం ఖాళీలను మాత్రమే ఎంపిక చేసుకోవాలనే నిబంధన ఉన్నదని, డిపెండెంట్ ద్వారా ప్రిఫరెన్షియల్ కేటగిరీ కిందకు వచ్చిన వారికి ఈ నిబంధన అవసరం లేదని, పిహెచ్ వారి కేసు కోర్టులో ఉన్నందున ఈ నిబంధనను తొలగించాలని, ఒక్క పోస్టును కూడా బ్లాక్ చేయమని హామీ ఇచ్చి మార్గదర్శకాలలో పోస్టులను బ్లాక్ చేస్తుండడం సరైనది కాదని, పోస్టులను బ్లాక్ చేయకూడదన్నారు.

ఫౌండేషన్ ప్రాథమిక పాఠశాలల్లో 1:20 నిష్పత్తి అమలు చేయాలని, 2023లో రేషనలైజేషన్ కాబడి మరియు 2023లో ప్రమోషన్ పొంది 2025లో రేషనలైజేషన్ అవుతున్న వారికి రేషనలైజేషన్లో 8 సంవత్సరాల పాయింట్లు కేటాయించాలని, పి. హెచ్, కోటా వారిని యధాస్థితిలో ఉంచమని కోర్టు ఉత్తర్వులు ఇచ్చినందున వారు రేషనలైజేషన్లో ఉన్నప్పుడు వారికి బదులుగా వేరే వారిని రేషనలైజేషన్ చేయకూడదని, ప్రభుత్వ పంచాయితీ రాజ్ సర్వీస్ రూల్స్ సమస్య తేలకుండా 8 సంవత్సరాల లాంగ్ స్టాండింగ్ అయిన వారిని స్వంత యాజమాన్యానికి వెళ్ళమనడం అపాలని, రేషనలైజేషన్లో సీనియర్ ఉపాధ్యాయుడు సమ్మతి తెలియజేస్తే తప్పనిసరిగా పాతస్టేషన్ పాయింట్లు ఇవ్వాలని, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఆన్లైన్ తో కూడిన మాన్యువల్ కౌన్సిలింగ్ ను ఏర్పాటు చేయాలని, ప్రతీ సంవత్సరం రేషనలైజేషన్ ప్రక్రియ లేకుండా చూడాలని, ఎం.ఇ.ఓలకు బదిలీలు జరపాలని, కోరుకున్న ఎం.ఇ.ఓ- 1, ఎం.ఇ.ఓ-2లకు హెచ్.ఎం కన్వర్షన్ కు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

గిరిజన యువతి, యువకుల్లోనూ ప్రతిభావంతులు ఉన్నారు

ప్రోత్సహిస్తే విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిస్తారు

వైకాపా సీనియర్ నాయకుడు రవి



విశాలాంధ్ర - చింతపల్లి : గిరిజన యువతి, యువకుల లోను ఉత్తమ ప్రతిభావంతులు ఉన్నారని, ప్రోత్సహిస్తే విద్యలో రాణించేందుకు మన్య ప్రాంతంలోనూ మెరికలాంటి ప్రతిభ కనబరిచే యువతి, యువకులు ఉన్నారని వైకాపా సీనియర్ నాయకుడు మోరి రవి అన్నారు. మండలంలోని అన్నవరం పంచాయతీ పనసలపాడు గ్రామానికి చెందిన కొట్టికి రాధాకృష్ణ కుమార్తె కుట్టికి తేజస్విని విశాఖ లోని మారికవలస పాఠశాలలో విజయనభ్యసిస్తూ 10వ తరగతిలో 586 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరచడం హర్షనీయం అన్నారు. రాష్ట్ర విభాగంలో 3వ ర్యాంక్ సాధించి గిరిజన ప్రాంతంలోనూ ఉత్తమ ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నారని నిరూపించిందన్నారు. పిల్లలను ప్రోత్సహిస్తే చదువుకుని ఉన్నత విద్యావంతులుగా ఉండడమే గాక, వారు ఎంచుకున్న రంగాలలో ఉత్తమ ఉద్యోగులుగా రాణించేందుకు తేజస్విని వంటి విద్యార్థులే నిదర్శనం అన్నారు. పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తేజస్వినినీ ఈ సందర్భంగా దుస్సాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

దోమలు వల్ల రోగాలు ప్రబలకుండా మందుల పిచికారి

విశాలాంధ్ర - జీకే వీధి : మండలంలోని రింతాడ పంచాయతీ పరిసర గ్రామాలలో మలేరియా డెంగ్యూ,చికెన్ గున్యా,టైఫాయిడ్ వంటి రోగాలు ప్రబలకుండా గ్రామాలలో ప్రతి ఇంటికి మొదటి విడతగా పి.సి.ఎం 5 శాతం మందుల పిచికారి పనులను ప్రారంభం చేశారు.ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి ఆర్ కన్నబాబు మాట్లాడుతూ గ్రామాలలోని అధిక వర్షాలు కురుస్తుండడంతో దీర్ఘకాలిక రోగాలు రాకుండా జాగ్రత్తలు పాటించాలని మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా మన వైరల్ జ్వరాలు రాకుండా ఉండేందుకు ముందుగా దోమలను నివారించాలని దోమలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.